మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

తెలుగు దిన పత్రిక

www.namasthehyderabad.in

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :115 ఎడిటర్: గొడిశాల సోమయ్య శనివారం 21-09-2024 పేజీలు :4 వెల : 2రూ

## సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట



**నమస్తే హైదరాబాద్ :** న్యూఢిల్లీ: సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుపై సుప్రీంకోర్ట్ ఇవాళ (శుక్రవారం) కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయబోమని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌ల ధర్మాసనం స్పష్టం చేసింది. విచారణ బదిలీ పిటిషన్‌పై విచారణను అత్యున్నత న్యాయస్థానం ఇవాళ ముగించింది. ఓటుకు నోటు కేసును తెలంగాణా నుంచి మధ్యప్రదేశ్‌కు బదిలీ చెయ్యాలంటూ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. విచారణను సీఎం ప్రభావితం చేస్తారన్న అపోహ తప్ప ఆధారాలు లేవని సుప్రీంకోర్ట్ వ్యాఖ్యానించింది. స్పష్టమైన ఆధారాలు లేకుండా ఊహాజనితమైన అంశాలతో పిటిషన్ దాఖలు చేశారని కోర్ట్ వ్యాఖ్యానించింది. విచారణ జరుగుతున్న ఈ దశలో జగదీశ్వర్ రెడ్డి పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోచేయలేమని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఇక ఈ కేసు విచారణలో జోక్యం చేసుకోవద్దని రేవంత్‌కు సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. కేసుకు సంబంధించిన వివరాలను రేవంత్ రెడ్డికి రిపోర్ట్ చేయవద్దని ఏసీబీని కూడా కోర్ట్ ఆదేశించింది. సీఎం, హోంమంత్రికి ఏసీబీ డీజీ రిపోర్టు చేయనక్కర్లేదని పేర్కొంది.

2లో

## హైడ్రాపై కేబినెట్‌లో ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారు



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, సెప్టెంబర్ 20: తెలంగాణ మంత్రివర్గసమావేశం ఈరోజు (శనివారం) సాయంత్రం జరుగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగున్న ఈ సమావేశంలో అనేక అంశాలపై చర్చ జరుగనుంది. ముఖ్యంగా హైడ్రాకుసంబంధిం సర్కార్ కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నారు. హైడ్రా చట్టబద్ధతపై కేబినెట్‌లో మంత్రివర్గం నిర్ణయం తీసుకోనుంది. హైడ్రాపై వెంటనే ఆర్డినెన్స్ జారీ చేసే అవకాశం ఉంది. రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ శాఖలకు ఉన్న విశేష అధికారాలు హైడ్రాకు ఇవ్వడంపై కేబినెట్ చర్చించునుంది. ఇకపై నోటీసుల నుంచి కూల్చివేతల వరకు హైడ్రాకు సర్వాధికారాలు ఇచ్చేలా కేబినెట్‌లో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. హైడ్రాకు ప్రత్యేక పోలీస్ స్టేషన్, అధికారుల కేటాయింపుపై కూడా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అలాగే వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో హైడ్రా బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉంది. అలాగే మరికొన్ని అంశాలపై కూడా కేబినెట్ చర్చించనుంది. ధరణి కమిటీ చేసిన 54 సిఫారసులపైనా చర్చించి, అమలుపై కేబినెట్ నిర్ణయం తీసుకోనుంది. బీసీ కులగణన పై చర్చ జరుగనుంది. పలు విశ్వవిద్యాలయాలకు కొత్త పేరు పెట్టడంపై కూడా మంత్రిమండలిలో చర్చించనున్నారు. హైదరాబాద్‌లోని తెలుగు యూనివర్సిటీకి ప్రముఖ కవి, రచయిత, పాత్రికేయుడు సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని ప్రభుత్వం

2లో

## సింగరేణి కార్మికులకు దసరా బోనస్..



**నమస్తే హైదరాబాద్ :** సింగరేణి సంస్థ ఉద్యోగులకు బంపర్ బొనాంజా ప్రకటించింది తెలంగాణ ప్రభుత్వం. దసరా సందర్భంగా గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ బోనస్ ప్రకటించింది. 2023-24 ఏడాదిలో సింగరేణికి 4,701 కోట్లు లాభం వచ్చింది. ఇందులో సింగరేణి కార్మికులకు 796 కోట్ల రూపాయలు బోనస్‌గా ప్రకటిస్తున్నట్టు చెప్పారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. సగటున ఒక్కో కార్మికుడికి 1.90లక్షలు బోనస్.. అలాగే కాంట్రాక్ట్ కార్మికులకు 5వేల రూపాయల చొప్పున ఇస్తున్నట్లు చెప్పారు భట్టి. సింగరేణి చరిత్రలో తొలిసారిగా కాంట్రాక్ట్ ఉద్యోగులకూ బోనస్ ఇస్తున్నామన్నారు. సింగరేణి కార్మికులకు సంతోషంగా బోనస్ ప్రకటిస్తున్నట్టు చెప్పారు డిప్యూటీ సీఎం భట్టి . గతంలో కంటే ఎక్కువగా ఈసారి దసరా బోనస్ అందిస్తున్నామన్నారు.సింగరేణి లాభాల్లో 33 శాతం బోనస్‌గా ప్రకటించడం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే తెలంగాణలో దశాబ్దాల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ.. దేశంలోనే అత్యంత ధనిక బొగ్గు గని సంస్థగా కొనసాగుతోంది. యేటా సింగరేణి సంస్థ లాభాలు గణనీయంగా పెరుగుతున్నాయి. సింగరేణిలో పనిచేస్తున్న 41వేల 837 మంది కార్మికులు, ఉద్యోగులకు వచ్చిన లాభాల్లో ప్రతియేటా పంచుతుంది ప్రభుత్వం. లాబాల్లో నుంచి ప్రతిఏడాది దసరా బోనస్ ఇస్తుంది.

## పేదలకు సీఎం రేవంత్ రెడ్డి తీపికబురు..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: ఇళ్లు లేని పేదలకు త్వరలో తెలంగాణ ప్రభుత్వం తీపికబురు అందించనుంది. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుకు అవసరమైన విధి విధానాలను ప్రకటించనుంది. ఈ మేరకు మార్గదర్శకాలు, విధివిధానాలను వారం, పది రోజుల్లో ఖరారు చేయనున్నట్లు తెలిసింది. ఆ దిశగా అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ పథకాన్ని కేంద్రం అందించే ప్రధానమంత్రి ఆవాస యోజన పథకానికి అనుసంధానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత ఏడాది డిసెంబర్‌లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించింది. వాటిలో ఇంటి కోసం వచ్చిన దరఖాస్తులు దాదాపు 82 లక్షలు, అర్బన్ పరిధిలో 23.5 లక్షలు, రూరల్‌లో 52.5 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు సమాచారం. కాగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో కేబినెట్ భేటీ అవుతుంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం. హైడ్రాకు చట్టబద్ధత కల్పించేలా ఆర్డినెన్సుకు మంత్రివర్గం ఆమోదించనుంది. ధరణి కమిటీ చేసిన 54 సిఫారసులపైనా చర్చించి, అమలుపై కేబినెట్ నిర్ణయం తీసుకోనుంది.

## ఇది ముమ్మాటికీ మోసం, నయవంచనే..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, సెప్టెంబర్ 20: కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధిస్తూనే ఉన్నారు. నిత్యం ఏదో ఒక అంశంపై సర్కార్‌పై కారాలు మిరియాలు నూరుతూనే ఉన్నారు. ఆరు గ్యారెంటీలు, రుణమాఫీ, రైతు భరోసా పథకాలకు సంబంధించి ప్రభుత్వాన్ని ఏకిపారేస్తున్నారు కేటీఆర్. తాజాగా మరోసారి ఎక్స్(ట్విట్టర్) వేదికగా ప్రభుత్వంపై మాజీ మంత్రి విమర్శలు గుప్పించారు.

## ధర్మాసనం తీర్పు ఇదే!




**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, సెప్టెంబర్ 120: నీట్ కౌన్సెలింగ్ లో స్థానికత వ్యవహారంలో తెలంగాణ విద్యార్థులకు ఊరట లభించింది. స్థానిక విషయమై హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులు 'నీట్' కౌన్సెలింగ్ కి హాజరయ్యేందుకు తెలంగాణ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. కౌన్సెలింగ్ సమయం అతి తక్కువగా మార్కులు ఉండటంతో ఈ ఒక్కసారికి అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు సుప్రీంకోర్టుకు చెప్పింది. పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపారు. విచారణ సందర్భంగా ఈ ఒక్కసారికి హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులకు అవకాశం ఇవ్వనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది ధర్మాసనానికి చెప్పారు. స్థానికతను నిర్ధారిస్తూ నాలుగు రాజ్యాంగ ధర్మాసనం తీర్పులు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. అన్ని తీర్పులు స్పష్టంగా ఉన్నా మళ్ళీ కోర్టును ఆశ్రయించారని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వ వాదనలతో విద్యార్థుల తరపు న్యాయవాది విభేదించారు. కేవలం రెండు, మూడు సంవత్సరాలు చదువుల కోసం రాష్ట్రానికి దూరంగా ఉంటే స్థానికత దూరం చేయకూడదని విద్యార్థుల తరపు న్యాయవాది తెలిపారు. కేసు మెరిట్స్‌లోకి వెళ్లే సమయం ఇప్పుడు లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయం చెప్పాలని సీజేఐ కోరారు.విద్యార్థుల భవిష్యత్, ప్రస్తుత సమయాభావం కారణంగా ఈ ఒక్కసారికి మినహాయింపు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపినందున హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులు నీట్ కౌన్సెలింగ్ కి హారయ్యేందుకు అవకాశం కల్పిస్తూ ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో గత కొన్ని వారాలుగా కోర్టులో నానుతున్న స్థానకత వ్యవహారం కొలిక్కివచ్చినట్లైంది. కాగా తెలంగాణలో శాశ్వత నివాసం ఉంటున్న స్థానికులకు రాష్ట్ర వైద్య, దంత వైద్య కాలేజీల్లో అవకాశం కల్పించాల్సిందేనని తెలంగాణ హైకోర్టు సెప్టెంబర్ 5న ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దీనిని సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ధర్మాసనం విచారించింది. వైద్య కళాశాలల్లో ప్రవేశాలు అంతకంత ఆలస్యం అవుతుండటంతో.. దీనిపై త్వరగా విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదులు ధర్మాసనాన్ని కోరింది. అందుకు సమ్మతి తెలిపిన సీజేఐ త్వరతి గతిన పిటిసన్‌ను విచారించి పరిష్కరించింది.

## గ్రేటర్ హైదరాబాద్ వాసులకు అలెర్ట్..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్ నగర వాసులకు గ్రేటర్ హైదరాబాద్ నగర జల మండలి అధికారులు ఓ హెచ్చరిక చేశారు. పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాను బంద్ చేయనున్నట్టు అధికారులు వెల్లడించారు. నగరంలో మరోసారి వాటర్ బోర్డు పనుల కారణంగా కొన్ని ప్రాంతాల్లో నీటి సరఫరాకు అంతరాయం కలగనుంది. హైదరాబాద్ మహా నగరానికి తాగునీరు సరఫరా చేసే కృష్ణా ఫేజ్-3 రింగ్ మెయిన్-1 పరిధిలోని ప్రశాసన్ నగర్ నుంచి అయ్యప్ప సొసైటీ వరకు ఉన్న 1200 ఎంఎం డయా పీఎస్సీ గ్రావిటీ మెయిన్ పైపులైన్ కు పలు ప్రాంతాల్లో లీకేజీలు ఏర్పడ్డాయి. వీటిని అరికట్టేందుకు అధికారులు మరమ్మతు పనులు చేపట్టనున్నారు. ఈ పనులు ఈ నెల 23వ తేదీ ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు అంటే 24 వ తేదీ ఉదయం 6 గంటల వరకు జరగనున్నాయి. కాబట్టి ఈ 24 గంటలు అయా రిజర్వాయర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది.

## మావోయిస్టులపై కీలక ప్రకటన చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా

**నమస్తే హైదరాబాద్ :** మావోయిస్టులపై జరిపిన ఆపరేషన్‌లో భద్రతా బలగాలు భారీ విజయాన్ని సాధించాయని అమిత్ షా అన్నారు. ఇప్పుడు ఈ సమస్య ఛత్తీస్‌గఢ్‌లోని నాలుగు జిల్లాల్లో మాత్రమే ఉంని, పశుపతినాథ్ (నేపాల్) నుంచి తిరుపతి (ఆంధ్రప్రదేశ్) వరకు కారిడార్ నిర్మించాలని మావోయిస్టులు ఒకప్పుడు ప్లాన్ చేశారని చెప్పారు.హింసను విడనాడాలని, ఆయుధాలు వదలి లొంగిపోవాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా నక్సలైట్లకు విజ్ఞప్తి చేశారు. నక్సలైట్లు అలా చేయకుంటే వారిపై సమగ్ర పోరాట యాత్ర చేపడుతామన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్ల హింసాకాండలో 55 మంది బాధితులను షా పరామర్శించారు. 'బస్తర్ పీస్ కమిటీ' రూపొందించిన డాక్యుమెంటరీని కూడా షా సోషల్

2లో

# సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట

సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి పర్యవేక్షణకు కూడా నిరాకరించింది. భవిష్యత్తులో సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుంటే పిటిషనర్ మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని ధర్మాసనం సూచించింది. ట్రయల్ కోర్టు పారదర్శకంగా విచారణ చేపట్టాలని ఆదేశించింది. సుప్రీంకోర్ట్ ఇచ్చిన ఈ ఆదేశాలతో ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట దక్కినట్టయింది.

# హైడ్రాపై కేబినెట్‌లో ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారు

నిర్ణయించింది. మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు.. అలాగే ఫోర్త్ సిటీలో ఏర్పాటు చేస్తున్న ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్ టైల్స్ కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టాలని సర్కార్ ఇప్పటికే నిర్ణయించింది. ఈ మూడింటికీ మంత్రివర్గం ఆమోదముద్ర వేయనుంది. కొత్తగా ఏర్పాటు చేయాలనుకుంటున్న 225 గ్రామ పంచాయతీలు, ఔటర్ రింగు రోడ్డు లోపల ఉన్న మున్సిపాలిటీని జీహెచ్ఎంసీలో విలీనంపైనా నేటి కేబినెట్‌లో చర్చించనున్నారు.

# మావోయిస్టులపై కీలక ప్రకటన చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా

మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ఆయన పంచుకున్నారు.నక్సలైట్ల హింసను, భావజాలాన్ని దేశంలో రూపుమాపేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నిర్ణయం తీసుకున్నారని, ఈశాన్య మిలిటెంట్ల మాదిరిగానే హింసను విడనాడాలని, ఆయుధాలు విడనాడి లొంగిపోవాలని నక్సలైట్లకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను.. అని అన్నారు. మీరు మా మాట వినకుంటే నక్సలైట్లను పూర్తిగా అంతమొందించే ఆపరేషన్ ప్రారంభిస్తామని అన్నారు. మార్చి 31, 2026 నాటికి మావోయిస్టులను పూర్తిగా నిర్మూలిస్తామన్నారు.

# ఘనంగా గణపతి ఉత్సవాలు



నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి): కూకట్పల్లి కెపిహెచ్బి టెంపుల్ బస్ స్టాప్ నందు కల్చర్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద గణేష్ ఉత్సవ కమిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సతీష్ రెడ్డి, రాజేష్ గౌడ్ వారి ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యు లు శేరి మమత సతీష్ రెడ్డి సారధ్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు పాల్గొనుటకు ముఖ్య అతిథులుగా కూకట్పల్లి ఏసిపి శ్రీనివాస రావు , కూకట్పల్లి ట్రాఫిక్ ఏసిపి వెంకటయ్య , కూకట్పల్లి సీఐ ముత్తు,కెపిహెచ్బి సిఐ వెంకటేశ్వరావు గణనాథుని పూజలు అందుకున్నారు ఈ 14 రోజులు గణనాథుని దీవెనలు కెపిహెచ్బి ప్రజల ఆశీర్వాదంతో ప్రతిరోజు ఇక్కడ కార్యక్రమాలు జరుగుతున్నాయని శనివారం జరగబోయే నిమజ్జన కార్యక్రమానికి బందోబస్తు సహాయ సహకారాలు అందించాలని శేరి సతీష్ రెడ్డి వారిని కోరడం జరిగింది. మాఆహ్వానాన్ని గౌరవించి పూజకు విచ్చేసిన గౌరవ అతిథులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. లిఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొత్తగూడెం ఫణీంద్ర,డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండి అరవింద్ రెడ్డి, కాంటెస్టెడ్ ఎం ఎల్ ఏ సంజీవరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దళిత రత్న మేకల్ మైకేల్, బి బ్లాక్ అధ్యక్షురాలు రేష్మ, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పిడికిడి గోపాల్ చౌదరి,లక్ష్మీనారాయణ,బిజెపి లక్ష్మి, సుభాష్,కళ్యాణ్ ,మణీ,బాబున్న, రామకృష్ణా రెడ్డి, మోహిస్,శ్రీకాంత్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ ని శోభయాత్రలు..



నమస్తే హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం టౌన్, యాచారం మండలం లోని గున్గల్ గ్రామం లో వినాయక నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాలు, శోభయాత్ర ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో గణేష్ నికి ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా, శోభయాత్ర నిమజ్జన కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని ఈ వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు.

# రచయిత మధుమోహన్ ఉదయగిరి రచించిన బావ తరంగాలు పుస్తకావిష్కరణ

- **ఆవిష్కరించిన సినీగేయ రచయిత సుద్దాల అశోక్ తేజ**
- **బోడుప్పల్ శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ వాసులు**




బోడుప్పల్ (నమస్తే హైదరాబాద్) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాలుగో డివిజన్ శ్రీ లక్ష్మీ నగర్ కాలనీలో నివాసముండే రచయిత మధుమోహన్ ఉదయగిరి రచించిన బావతరంగాల పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం సుందరయ్య విజ్ఞాన కేంద్రం షోయబ్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కవి జాతీయ ఉత్తమ సినిగేయ రచయిత అవార్డు గ్రహీత సుద్దాల అశోక్ తేజ పాల్గొని మధుమోహన్ ఉదయగిరి రచించిన బావ తరంగాలు పుస్తకం ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ.తన జీవిత అనుభవాలను గుర్తు చేసుకుంటూ గుడిపాటి వెంకటాచలం,సిరివెన్నెల,వేటూరి వంటి వివిధ కవులు జీవితంలో వారు పడిన శ్రమ, వారు రాసిన కవిత్వాలు కథలు సమాజాన్ని ఎంతగానో ప్రతిబింబ చేశాయని అన్నారు.అలాగే ఈ పుస్తకం హృదయాన్ని మలుచుకునే విధంగా ఉంది అని అన్నారు.ఈ పుస్తకం ధారావాహికంగా ఉండాలని ఆశించారు.రచయిత మధుమోహన్ ఉదయగిరి మరిన్ని కవితలు పాటలు రాయాలని ఆకాంక్షించారు. అనంతరం పుస్తక రచయిత మధుమోహన్ ఉదయగిరి మాట్లాడుతూ.సమాజంలో ఉన్న రుగ్మతులు అసమానతలు గురించి ఎక్కువగా రాశానని, వాస్తవిక జీవిత అనుభవాలు, జీవితంలో తాను అనుభవించిన సంఘటనలు, ఉద్యమాలలో జరిగిన సంఘటనలు పుస్తకంలో రాశానని అన్నారు,ఈ సమాజానికి ఎంత ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేసిన సుద్దాల అశోక్ తేజ మరియు కాలనీవాసులకు,ఈ పుస్తకం రాసేందుకు ప్రోత్సహించిన మిత్రులకు శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ.మధుమోహన్ ఉదయగిరి మరిన్ని కవితలు పాటలు రాయాలని ఆకాంక్షించారు.

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్ ) శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపనపల్లిలో రూ.50 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఈ శుక్రవారం హౌకాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పరిశీలించారు. కాలనీలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆదేశించారు. ప్రతి కాలనీ,బస్తీలో ప్రజలకు మెరుగైన మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ద్యేయంగా ముందుకు సాగుతున్నామని,ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్ని అన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు.నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నిర్ణీత సమయంలో సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ హౌఅధికారులకు ఆదేశించారు.అనంతరం హౌగోపనపల్లి హౌవాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, సీనియర్ నాయకులు శేఖర్,సురేష్,రంగస్వామి,మురుగ, రాజు,పల్లపు చంద్రమౌళి, ప్రసాద్, శ్రీను,స్థానిక నేతలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండలంలోని శుక్రవారం కోలుకొండ గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఖాసిం వారి కొడుకు జాంగిర్ వివాహానికి హాజరై నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. వారి వెంట బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ , జిల్లా నాయకుడు పల్ల సుందర్ రాంరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు బస్వమల్లేష్, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రామ్ సింగ్ , కోతి ప్రవీణ్, కారు పోతుల బిక్షపతి, కృష్ణమూర్తి ,మేకల సంపత్ ,రాజన్న ,యాకన్న ,ఎల్లేష్, మోహన్. తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# మాధకద్రవ్యాలపై అవగాహన సదస్సు లో పాల్గొన్న ఎస్సై ఎమ్.ఐలయ్య



నాగారం, నమస్తే హైదరాబాద్ :(సెప్టెంబర్ 20) మండల పరిధిలోని వర్ధమానుకోట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సులో ఎస్ ఐ ఎమ్. ఐలయ్య పాల్గొని విద్యార్థులకు మాధకద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పంచారు. అలాగే విద్యార్థులు యువకులు గ్రామాలలో గంజాయి నిర్మూలనకు తమ వంతు కృషి చేయాలని అన్నారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు కనిపించినప్పుడు 100 డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలన్నారు . ఆయన వెంట కానిస్టేబుల్ ఎల్లయ్య ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# 10 రోజులుగా తెలంగాణలో పలుచోట్ల స్తంభించిన 'మీ' సేవలు..

నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, సెప్టెంబర్ 20: రాష్ట్రవ్యాప్తంగా మీసేవ కేంద్రాల్లో పది రోజులుగా సేవలు స్తంభించిపోయాయి. దీంతో ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశాలు, ఉద్యోగాల కోసం దరఖాస్తు చేయాల్సిన వారికి సకాలంలో సర్టిఫికెట్లు లభించక తీవ్రంగా నష్టపోతున్నారు. రాష్ట్ర డాటా సెంటర్‌లో సాంకేతిక సమస్య కారణంగా ఈ పరిస్థితి తలెత్తిందని అధికారులు చెప్తున్నారు. డిజిటల్ తెలంగాణలో భాగంగా వివిధ రకాల ప్రభుత్వ సేవలను మీసేవ, ఈసేవ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్నది. 38 ప్రభుత్వ శాఖలకు చెందిన 200 వరకు సేవలు 2,856 మీసేవ కేంద్రాల ద్వారా అందుబాటులో ఉన్నాయి. ఇందులో రెవెన్యూశాఖ నుంచి విద్యార్థులు, ఉద్యోగార్థులు పొందాల్సిన కులం, ఆదాయం, ఈడబ్ల్యూఎస్ తదితర సర్టిఫికెట్లు అతి ప్రధానమైనవి.

# బొటానికల్ గార్డెన్ బోటింగ్ పాండ్లో చేపలు వదిలిన అటవీ అభివృద్ధి సంస్థ ఎండీ చంద్రశేఖర్రెడ్డి



నమస్తే హైదరాబాద్, శేర్లింగంపల్లి న్యూస్ : పార్కుల్లోని చెరువులు, కుంటలలో చేపలు వదలడం ద్వారా ఎన్నో రకాల పక్షులు ఆయా పరిసరాల్లో ఆవాసాలను ఏర్పరుచుకోవడంతో జీవవైవిధ్యం పెంపొందుతుందని తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ వైస్ ఛైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జీ చంద్రశేఖర్రెడ్డి అన్నారు. శుక్రవారం కొండాపూర్లోని బొటానికల్ గార్డెన్లోని బోటింగ్ పాండ్, నైట్ సఫారీ చెరువు, పాలపిట్ల సైక్లింగ్ పార్కు చెరువు, ఫారెస్ట్ ట్రెక్ పార్కులోని పెద్ద చెరువు, చిన్న చెరువులలో చేప పిల్లలను వదిలినట్లు ఆయన తెలిపారు. పార్కులలోని చెరువులు, కుంటలలో చేప పిల్లలను వదలడం ద్వారా అక్కడికి వచ్చే ఎన్నో రకాల పక్షులు ఆవాసాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా జీవ వైవిధ్యం పెంపొందుతుందన్నారు. గతంలో సైతం ఆయా చెరువులలో చేప పిల్లలను విడిచిపెట్టడం ద్వారా ఎన్నో రకాల పక్షులు ఇక్కడ నివాసం ఏర్పాటు చేసుకుంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆటవీ అభివృద్ధి సంస్థ జనరల్ మేనేజర్ డాక్టర్ జీ: స్కైలాబ్, ప్లాంటేషన్ మేనేజర్ వేమి రెడ్డి లక్ష్మారెడ్డి, ఎస్ఆర్ సామినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# అత్యవసర సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేసిన కొండల్ రెడ్డి



పోచారం సెప్టెంబర్ 20 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అధ్యక్షతన అత్యవసర సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశంలో భాగంగా 31.5 లక్షల పనులకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆవోదం తెలిపింది. 17/09/2024 నుండి 02/10/2024 వరకు నిర్వహించే స్వచ్చత హి సేవా కార్యక్రమాల నిర్వహణ కు 9.5 లక్షలు,రానున్న బతుకమ్మ పండుగా నిర్వహణ కు అన్ని వార్డులలో కు గను 9.50 లక్షలు, మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎదులాబాద్ చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లకు అనగా రోడ్లు మరమ్మత్తులు, మొబైల్ టాయిలెట్స్, సీసీ కెమెరాలు, బారికేడ్లు, టెంట్లు, మొదలగు అత్యవసర పరిస్థితి దృష్ట్యా సాధారణ నిధుల నుండి అంచనా వ్యయం 10 లక్షలు,కోతులు మరియు కొండముచ్చులను పట్టించుటకు 3లక్షలు, అంశాలపై చర్చించారు. అనంతరం అన్ని అంశలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆవోదించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్, కమిషనర్ వీరరెడ్డి, కౌన్సిలర్లు గొంగళ్ళా మహేష్, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, అకిటి శైలజ, మెట్టు బల్ రెడ్డి, బాలగొని వెంకటేష్ గౌడ్, బెజ్జాంకి హరీ ప్రసాద్ రావు,సుర్వీ రవీందర్ గౌడ్, మోటుపల్లి పోచమ్మ, సర్వి సుదా లక్ష్మి, బద్దం మమత, కో ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, దాసరి శంకర్, మేనేజర్అంజన్ రెడ్డి, ఏ ఈ మహిపాల్, శానిటరీ ఇన్స్పెక్టర్ వాణి, వివిధ శాఖల అధికారులు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డీవో

నాగారం, నమస్తే హైదరాబాద్ :(సెప్టెంబర్ 20) నాగారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం సూర్యాపేట ఆర్డీవో ఆర్. వేణుమాధవరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధరణి ఫిర్యాదులు, తీసుకున్న చర్యలను అప్లోడ్ చేయడం, ఎన్నికల ఇంటింటి సర్వే పూర్తి చేయడం, కార్యాలయానికి ప్రజల ద్వారా వచ్చిన సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రికార్డ్ లను పరిశీలించారు. అనంతరం కార్యాలయానికి వచ్చిన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, డిప్యూటీ తహసిల్దార్ షహరిన్ బేగం, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎవర్ గ్రీన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లడ్డు కైవసం చేసుకున్న పరకాల సాయికిరణ్ రెడ్డి





ఘట్కేసర్ సెప్టెంబర్ 20 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని, బుగ్గనగర్ కాలనీలో ఎవర్ గ్రీన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లడ్డు వేలం పాటలో 1, 11,111 రూపాయలకు లడ్డును కైవసం చేసుకున్న పరకాల సాయికిరణ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జల్ల హేమంత్, జల్ల యశ్వంత్, మధుగాని మాధవ్, రవితేజ, దగ్గడ్ సాయి, బొల్లు మహేష్, మెరుగు బాను, గుండు సూరి, రవ్వ చరణ్, మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# హెచ్సీయూలో గురజాడ జయంత్యోత్సవం




నమస్తే హైదరాబాద్, శేర్లింగంపల్లి న్యూస్ : నవయుగ వైతాళికుడు, ఆధునిక సాహిత్యానికి వెలుగుబాట వేసిన గొప్ప కవి గురజాడ వేంకట అప్పారావు 163వ జయంతిని పురస్కరించుకుని గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ ఆధ్వర్యం శుక్రవారం 'గురజాడ అప్పారావు జయంత్యోత్సవం" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి. రాములు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గురజాడ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం ఆచార్య రాములు మాట్లాడుతూ.. తెలుగు సాహిత్యానికి గురజాడ చేసిన యోగదానం ఎంతో గొప్పదన్నారు. గురజాడ పుట్టిపెరిగిన ప్రదేశాలు, విద్యాభ్యాసం వంటి వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎం గోనానాయక్, ఆచార్య డి. విజయలక్ష్మి, ఆచార్య పీ వారిజా రాణి, త్రివేణి, భూక్యా తిరుపతి, భుజంగరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేపు శ్వేతార్కలో సంకష్టహరచతుర్థి పూజలు




కాజిపేట్ సెప్టెంబర్ 20 (నమస్తే హైదరాబాద్ )కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో రేపు సంకష్టహర చతుర్ధిని పురస్కరించుకొని దేవాలయంలో ఉదయం ఆరు గంటలకు పాలభిషేకం ప్రాతక్కాల అర్చన అనంతరం నిత్య సహస్ర మొదక హెూమము అనంతరం ద్వారా బంధనమ్ సాయంత్రం నాలుగు గంటలకు దూర్వా మరియు లాజలతో హెూమం అనంతరం మహా బస్మాభిషేకం అనగా విభూతి తో అభిషేకం అనంతరం అలంకరణ స్వామి వారి ఉత్సవమూర్తులను పురవీధుల్లో ఊరేగింపు తర్వాత స్వామివారికి సప్త హారతి వీక్షణం భక్తులందరికీ తీర్థప్రసాధితరణ అన్నదానం జరుగును పూర్తి వివరాలు 9347080055 సంప్రదించగలరు .

# రోమన్ క్యాథలిక్ చర్చి పునర్నిర్మాణ పనులకు ఎన్నారై వల్లపురెడ్డి రాం రెడ్డి సహాయం



నమస్తే హైదరాబాదు బీధర్మసాగర్ మండలం సాయిపేట గ్రామంలో ఉన్న రోమన్ క్యాథలిక్ చర్చి పునర్నిర్మాణ పనులకు నారాయణగిరి గ్రామానికి చెందిన వల్లపురెడ్డి రాం రెడ్డి సాయం చేశారు. ఈ మేరకు మంగళవారం చర్చి సభ్యులకు రూ. 20 వేల సాయం అందించారు. ఈ కార్యక్రమంలో. క్యాతంపల్లి మాజీ సర్పంచ్ చాడ నర్సింహారెడ్డి, నారాయణగిరి మాజీ సర్పంచ్ బుద్దే రమేష్, సోంపల్లి యుగేందర్, సోంపల్లి కాంతయ్య (పంతులు) , సోంపల్లి రవీందర్, సోంపల్లి బిక్షపతి, సోంపల్లి సుధాకర్, సింగారపు పోశయ్య, బట్టు వెంకటయ్య, సోంపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు

# భారీగా పెరిగిన కూరగాయలు, బియ్యం, నూనె ధరలు!



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, సెప్టెంబర్ 20: పండగల సీజన్ మొదలైనప్పటి నుంచి నిత్యవసర సరుకుల ధరలు ఆకాశానికి ఎగబాకుతున్నాయి. కూరగాయల ధరలు, పప్పులు, నూనెలు, బియ్యం.. ఒక్కటేమిటీ దేనిని పట్టుకున్నా షాక్ కొట్టేలా ఉంది పరిస్థితి. పిల్లల చదువులు, ఇంట్లో నిత్యావసర సరుకులు, ఇంటి కిరాయిలు ఇతర ఖర్చులకు అరకొర సంపాదించే సామాన్యుడి జీతం నెల తిరిగేసరికి ఆవిరైపోతుంది. ఇక దినసరి కూలీ సంగతి సరేసరి. నిత్యావసర సరుకులు పెరుగుదలపై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడంతో ఇష్టారీతిగా సరుకుల ధరలు పెరిగిపోతున్నాయి. ఫలితంగా సమాన్యుడు పెరిగిన ధరలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడు.గత కొంతకాలంగా పెరిగిన ధరలు, ఇతర వ్యయాలతో కుటుంబ బడ్జెట్ తలకిందులవుతుంది. ఇంటి కిరాయిలు, పాలు, చక్కెర, పప్పులు, బియ్యం, కూరగాయలు, ఇలా ఒక్కటేమిటి అన్ని రకాల నిత్యావసర ధరలు భగ్గుమంటున్నాయి. ఇటీవల పెరిగిన ధరలతో సామాన్యుల నోట మాట రావడం లేదు.

# సినిమా



## నాకు అవకాశాలు అంత ఈజీగా రాలేదు.



టాలీవుడ్‌లో క్రేజీ హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు యంగ్ హీరో విజయ్ దేవరకొండ. పెళ్లి చూపులు సినిమాతో హీరోగా పరిచయమైన విజయ్.. ఆ తర్వాత వచ్చిన అర్జున్ రెడ్డి సినిమాతో ఓవర్ నైట్‌లో స్టార్ హీరోగా ఎదిగాడు. చేసింది తక్కువ సినిమాలే అయినా.. విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకున్నాడు విజయ్. ఈ మధ్యకాలంలో విజయ్ నటించిన సినిమాలు ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయితున్నాయి. ఇక ఇప్పుడు ఎలాగైన హిట్ కొట్టాలన్న కసితో ఉన్నాడు విజయ్. తాజాగా విజయ్ తన స్ట్రగుల్ డేస్‌ను గుర్తు చేసుకున్నాడు. సినిమాల్లో అవకాశాలు అంత ఈజీగా రాలేదు అని చెప్పాడు విజయ్. విజయ్ హీరోగా ఎంట్రీ ఇవ్వక ముందు కొన్ని సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేశాడు. ఆతర్వాత హీరోగా మారాడు.విజయ్ కెరీర్ బిగినింగ్ లో నాటకాల్లో నటించాడు. నాటకాల్లో చిన్న చిన్న పాత్రలు చేసి మెప్పించాడు. ఆ ఆసక్తితోనే సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చాడు. అయితే.. సినిమాల్లో అవకాశాలు తనకు అంత ఈజీగా రాలేదు అని చెప్పాడు. తనకు వరుసగా అవకాశాలు వస్తాయని అనుకున్నా.. కానీ నేను అనుకున్నది జరగలేదు అని విజయ్ అన్నాడు. విజయ్ లైఫ్ ఈజ్ బ్యూటీ ఫుల్,నువ్విలా సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేశాడు. ఆ తర్వాత తన స్నేహితులతో కలిసి పెళ్లి చూపులు సినిమా చేశాడు. కేవలం 60 లక్షలతో తెరకెక్కిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. పలు అవార్డ్స్ కూడా అందుకుంది ఈ సినిమా.తరుణ్ భాస్కర్ దర్శకత్వంలో వచ్చిన పెళ్లి చూపులు సినిమా తర్వాత అర్జున్ రెడ్డి సినిమాతో ఓవర్ నైట్ స్టార్ గా మారిపోయాడు. అయితే సినిమా ఆడిషన్స్ సమయంలో కూడా చాలా ఇబ్బందులు పడ్డాను అని చెప్పాడు విజయ్. రోజూ ఉదయాన్నే లేచి ఆడిషన్ ఎక్కడ జరుగుతుందో తెలుసుకొని.. అక్కడికి వెళ్లి ఆడిషన్ ఇవ్వడం చేసేవాడు. అలా చాలా ఆడిషన్స్ లో ఫెయిల్ అయ్యాను.. ఎట్టకేలకు లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్’ సినిమాలో సపోర్టింగ్ రోల్ ఛాన్స్ వచ్చింది అని అన్నాడు. ఆ తర్వాత ఏడాది పాటు విజయ్ కి ఏ సినిమాలో అవకాశం రాలేదు. చివరకు ఫ్రెండ్స్ అందరితో కలిసి పెళ్లి చూపులు అనే సినిమా చేశాడు. అలా హీరోగా మారాడు విజయ్. ‘అర్జున్‌రెడ్డి’ సినిమా తర్వాత విజయ్‌కి చాలా అవకాశాలు వచ్చాయి. ‘గీత గోవిందం’ పెద్ద హిట్ అయింది. ఆతర్వాత స్టార్ హీరోగా మారిపోయాడు. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి దర్శకత్వలో సినిమా చేస్తున్నాడు.


## స్త్రీల కంటే పురుషులు వేగంగా బరువు తగ్గడం నిజమేనా?



ప్రస్తుతం ఆరోగ్యంగా ఉండేందుకు అనేక రకాల వ్యాయామాలు చేస్తున్నారు. వాటిలో ఒకటి బరువు తగ్గడం. ఇది శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా చాలా సవాలుగా ఉంటుంది. కఠినమైన ఆహారాన్ని అనుసరించడం నుండి ఫిట్‌నెస్ నియమావళిని నిర్వహించడం వరకు ఒక వ్యక్తి అనేక విధాలుగా త్యాగం చేయాల్సి ఉంటుంది. అయితే గంటల తరబడి శ్రమించినా ఆశించిన ఫలితాలు రాకపోవడంతో నిరుత్సాహానికి గురవుతాం. మీరు కూడా ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొన్నారా? ఆశ కోల్పోవద్దు. కష్టపడి పనిచేయడం ఆపవద్దు.మీ బరువు తగ్గించే ప్రయాణంలో మీరు మగవా లేదా ఆడవా అనేది చాలా నిర్ణయాత్మక అంశం అని మీకు తెలుసా? పురుషుల కంటే స్త్రీలు బరువు తగ్గడం చాలా కష్టమని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. అయితే ఇది ఎందుకు? మన శరీరాలు వేరుగా ఉన్నందుకా? పోషకాహార నిపుణులు శ్వేత జె పంచల్ ఈ ప్రశ్నలన్నింటికీ సమాచారాన్ని అందించారు మరియు ఆమె తాజా ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో సంబంధిత వీడియోను పంచుకున్నారు.మహిళల కంటే పురుషులకు ఎక్కువ లీన్ కండర కణజాలం ఉంటుంది. ఇది మహిళలతో పోలిస్తే పురుషులు ఎక్కువ కేలరీలు బర్న్ చేయడానికి సహాయపడుతుంది. అందుకే పురుషులు, మహిళలు తమ ఆహారంలో తక్కువ కేలరీలు తీసుకున్నప్పటికీ స్త్రీల కంటే వేగంగా బరువు తగ్గుతారు. పోషకాహార నిపుణులు శ్వేత జె పంచల్ తెలిపిన వివరాల ప్రకారం.. సహజంగా స్త్రీల కంటే పురుషులకు జీవక్రియ ఎక్కువగా ఉంటుంది. అందుకే ఇది పురుషులకు ఎక్కువ కేలరీలు బర్న్ చేయడానికి సహాయపడుతుంది.

సాధారణంగా పురుషులు, మహిళలు ఇద్దరికీ వివిధ రకాల హార్మోన్లు ఉంటాయి. బరువు తగ్గించే ప్రక్రియలో ఇది ముఖ్యమైనది. పురుషులలో ఎక్కువ టెస్టోస్టెరాన్, తక్కువ ఈస్ట్రోజెన్ ఉంటుంది. కానీ స్త్రీలలో ఈస్ట్రోజెన్ ఎక్కువ, తక్కువ టెస్టోస్టెరాన్ ఉంటుంది. దీంతో బరువు తగ్గే విషయంలో మహిళలు నష్టపోతున్నారు. పురుషులు అనుకూలంగా ఉంటారు. బరువు తగ్గించే ప్రయాణం పురుషులు, స్త్రీలకు భిన్నంగా ఉంటుంది. మన వంటగదిలోనే బరువు తగ్గడానికి సహాయపడే అనేక పదార్థాలు, పండ్లు, కూరగాయలు ఉన్నాయి. వీటిలో గుడ్లు, పుట్టగొడుగులు, క్యారెట్లు, పైనాపిల్స్, దోసకాయలు, యాపిల్స్, బ్రోకలీ, మరిన్ని ఉన్నాయి. వీటన్నింటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అవసరమైన విటమిన్లు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. బరువు తగ్గడానికి ఇది మంచిది. అందుకే స్త్రీలు మీ బరువును పురుషులతో పోల్చకూడదు.

## వామ్మో.. తగ్గేదిలే అంటున్న బంగారం ధర..



బంగారంలో పెట్టుబడి పెట్టడం దీర్ఘకాలికంగా ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇది రిస్క్ లేని పెట్టుబడి. సెప్టెంబర్ 20న బంగారం ధర భారీగా పెరిగింది. 100 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.2200 పెరిగింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో ఈరోజు బంగారం ధరలో విపరీతమైన పెరుగుదల కనిపిస్తోంది. అయితే సెప్టెంబర్ 20వ తేదీ ఉదయం 6 గంటల సమయానికి కంటే సాయంత్రం 6 గంటల వరకు భారీగా పెరిగింది. తులం బంగారంపై దాదాపు 1200 వరకు ఎగబాకింది.చెన్నైలో 22 క్యారెట్ల తులం బంగారం ధర 68,850 రూపాయలు ఉండగా, అదే 24 క్యారెట్ల ధరను చూస్తే 75,110 రూపాయల వద్ద కొనసాగుతుంది.

ఇక దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర 69,000 రూపాయలు ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర 75,260 రూపాయల వద్ద నమోదైంది.

ఇక ముంబైలో 22 క్యారెట్ల తులం గోల్డ్ ధర 68,850 రూపాయల వద్ద ఉండగా, అదే 24 క్యారెట్ల ధర 75,110 వద్ద ఉంది.

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర 68,850 రూపాయల వద్ద ఉండగా, 24 క్యారెట్ల ధర 75,110 వద్ద కొనసాగుతోంది.

ఇక బంగారం ధర మాదిరిగానే వెండి ధర కూడా పరుగులు పెడుతోంది. కిలో వెండిపై ఏకంగా 1500 వరకు ఎగబాకింది. ప్రస్తుతం సెప్టెంబర్ 20వ తేదీన సాయంత్రం 6 గంటల సమయానికి 92,500 రూపాయల వద్ద కొనసాగుతోంది. ఇదిలా ఉంటే మరికొన్ని ప్రాంతాల్లో మాత్రం భారీగా ఉంది. లక్ష చేరువలో ఉంది. చెన్నై, హైదరాబాద్, కేరళలో రూ.97,000 ఉంది.

గ్లోబల్ మార్కెట్‌లో బంగారం ధరలు భారీగానే పెరిగాయి. అమెరికా ప్రభుత్వం వడ్డీ రేట్లను తగ్గించడమే ఇందుకు కారణం. వడ్డీ రేట్లు తక్కువగా ఉన్నప్పుడు, ప్రజలు తమ డబ్బు సురక్షితంగా ఉంటుందని భావించి బంగారం కొనడానికి ఇష్టపడతారు.

బంగారం ధరలు ఎందుకు పెరుగుతున్నాయి?

ప్రపంచంలోని చాలా దేశాల్లో ఇప్పటికీ ఉద్రిక్త వాతావరణం ఉంది. అటువంటి సమయంలో ప్రజలు బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా పరిగణిస్తారు. అయితే గత నెలలో బంగారం దిగుమతిని తగ్గించింది.

బంగారం ఇప్పుడు మరింత ఖరీదు అవుతుందా?

అన్నీ ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ అనుకూలమైన మార్కెట్ పరిస్థితులు కొనసాగితే తదుపరి 12 నెలల్లో ధరలు %వి2,600, వి%2,800 మధ్య చేరవచ్చు. బంగారం ఇప్పుడు చాలా ఖరీదైనది. ప్రజలు బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా పరిగణిస్తున్నందున మరింత ఖరీదైనదిగా మారవచ్చు.

## మరోసారి నిరాశ పరిచిన కోహ్లీ, రోహిత్.



చెన్నై టెస్ట్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై భారత క్రికెట్ జట్టు పూర్తిగా పట్టు బిగించింది. భారత్ చేసిన 376 పరుగులకు సమాధానంగా బంగ్లాదేశ్ జట్టు తన తొలి ఇన్నింగ్స్‌లో 149 పరుగులకే కుప్పకూలింది. దీంతో భారత జట్టు తన రెండో ఇన్నింగ్స్‌లో మూడు వికెట్ల నష్టానికి 81 పరుగులు చేయడంతో భారత్ మొత్తం ఆధిక్యం 308 పరుగులకు చేరుకుంది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి రిషబ్ పంత్ 12 పరుగులతో, శుభ్‌మన్ గిల్ 33 పరుగులతో క్రీజులో ఉన్నారు. ఈ ఇన్నింగ్స్‌లో భారత ఇద్దరు స్టార్ బ్యాట్స్‌మెన్‌లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కూడా ఫ్లాప్ అయ్యారు.దీనికి ముందు, భారత జట్టు నిన్నటి స్కోరు 339/6 స్కోర్‌తో ఆటను ప్రారంభించింది. ఆ తర్వాత భారత జట్టు 376 పరుగుల తర్వాత ఔటైంది. రవిచంద్రన్ అశ్విన్ 113 పరుగులు, రవీంద్ర జడేజా 86 పరుగుల ఇన్నింగ్స్ ఆడారు. బంగ్లాదేశ్ తరపున హసన్ మహమూద్ అత్యధికంగా 5 వికెట్లు తీశాడు. అతనితో పాటు తస్కిన్ అహ్మద్ కూడా 3 వికెట్లు తీశాడు.

బుమ్రా 4 వికెట్లు.. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్‌కు శుభారంభం లభించకపోవడంతో ఆ జట్టు 40 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది. జట్టు టాప్ ఆర్డర్ పూర్తిగా ఫ్లాప్ అయింది. బంగ్లాదేశ్ తరపున షకీబ్ హల్ హసన్ తొలి ఇన్నింగ్స్‌లో అత్యధికంగా 32 పరుగులు చేశాడు. ఇది కాకుండా లిటన్ దాస్ 22 పరుగుల ఇన్నింగ్స్ ఆడగా, మెహదీ హసన్ మిరాజ్ 27 పరుగులతో ఇన్నింగ్స్ ఆడారు. మిగతా ఆటగాళ్లు పూర్తిగా ఫ్లాప్ కావడంతో ఆ జట్టు 149 పరుగులకే పరిమితమైంది. భారత్ తరపున జస్ప్రీత్ బుమ్రా అద్భుతంగా బౌలింగ్ చేసి 4 వికెట్లు పడగొట్టాడు. అలాగే, మహ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజా, ఆకాశ్ దీప్ సింగ్ తలో 2 వికెట్లు తీశారు. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా టాప్ ఆర్డర్ మరోసారి ఫ్లాప్ అయింది. కెప్టెన్ రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ తక్కువ పరుగులకే ఔటయ్యారు. రోహిత్ శర్మ 5 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఈ ఇన్నింగ్స్‌లో 10 పరుగుల వద్ద యశస్వి జైస్వాల్ అవుటయ్యాడు. 17 పరుగుల వద్ద విరాట్ కోహ్లీ ఔటయ్యాడు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..